
2లో

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 29 మంగళవారం సంపుటి : 29 సంచిక : 98

# వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయండి



## - మంత్రి సత్య కుమార్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి

అగ్ని న్యూస్,అమరావతి (ఏప్రిల్ 28):

పశ్చిమ ప్రకాశం వర ప్రధాయిని శ్రీ పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ,వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను అమరావతి లోని ఆయన కార్యాలయంలో సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే పూర్తి చేసామని ప్రజలను మభ్యపెట్టి జాతికి అంకితం చేసి ఈ ప్రాంత ప్రజలను,రైతులను నిలువునా మోసం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించి,తక్షణమే పెండింగ్ పనులు,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విడుదల చేసి కరువు ప్రాంతాలు అయిన మార్కాపురం,కనిగిరి,దర్శి, గిద్దలూరు,యర్రగొండపాలెం, కడప,నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని కరువు మండలాల్లోని ఆయా ప్రాంతాల రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోవాలని కోరుచున్నామన్నారు. కరువు కాటకాలకు నిలయమైన పశ్చిమ ప్రకాశం భౌగోళిక స్థితిగతుల గురించి తమరికి విదితమే అన్నారు. ఈ విషయాన్ని తమరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి,జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు 2లో

# నీటి కష్టాలు గట్టెక్కించిన టిడిపి నాయకులు




## - కొన్ని నెలలుగా నీరు రాక ఇబ్బందికి గురైన శ్రీపతి నగర్ వాసులు

అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 28): పట్టణం లోని శ్రీపతి నగర్ లో ప్రజలు కొన్ని నెలలుగా నీరు రాక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న 16 వ వార్డు టీడీపీ కన్వీనర్ ముని శ్రీనివాసులు, సమస్యను అధికారుల దృష్టికి,ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి తెలిపారు. శాసనసభ్యులు నారాయణరెడ్డి వెంటనే అధికారులకు సూచించడంతో, అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేపట్టారు. చెడి పోయిన బోరు బాగు పడటంతో శ్రీపతి నగర్ నీటి కష్టాలు గట్టెక్కాయి. అయితే వాడుక నీరు మాత్రమే వస్తున్నాయని, మంచినీటి కోసం చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు,నాయకులు మంచినీటి వసతి కల్పించాలని కాలనీ వాసులు విన్నవించారు. ఏది ఎమైన నీటి కొసం చాల ఇబ్బంది పడుతున్న సమయంలో అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్ళిన ముని శ్రీను కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం




## - నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 28): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... మే 2న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి అధ్యక్షతన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని టీడీపీ కూటమి నాయకులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని అమరావతి కి మద్దతుగా నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 28): కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలోని శ్రీ మదీ ్వరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి దర్శించుకున్నారు. బ్రహ్మం గారి మఠంలో ఓ ప్రవేట్ కార్యక్రవ ాానికి హాజరైన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్ర త్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మ న్ బైలడుగు బాలయ్య, కౌన్సిలర్ బి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయండి

మొదటి పేజి తరువాయి

దృష్టికి అలాగే అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళతారని భావిస్తున్నా మని తెలిపారు. ఈ ఏడాది మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా మా ర్కాపురానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదుల అనుసంధానం గురించి ప్రస్తావిస్తూ ఏటా సముద్రంలోకి వృథాగా పోతున్న వరద జలాలను ఒడిసి పట్టి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించిన 45 టీఎంసీల నీటిని కొరత లేకుండా అందిస్తామని చెప్పడం సంతోషించదగ్గ విషయమ ని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కూడా వారి దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా కోరుచు న్నామన్నారు. కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వెలుగులు నింపే ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మీ సహాయ సహకారాలు అందించాలని, ఉన్న తాధికారులు కూడా సత్వర చర్యలు తీసుకునే విధంగా కృషి చేయవలసిందిగా కో రుచున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలను అన్ని విధాలు గా అభివృద్ధి చేసిన వారము అవుతామని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

... Enter to Learn - Leave to Serve ...
AKVK ONGOLE
ఆంధ్రకేసరి విద్యాకేంద్రం
జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల
(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)
ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in
ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




PRIVATE COLLEGE
ఇంటర్మీడియట్ కోర్సులు: M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T
డిగ్రీ కోర్సులు: B.Sc, B.Com, B.C.A, B.A
పి.జి. కోర్సులు: M.Sc, M.Com
ANU Distance Education
HOSTEL Facility Available
BUS Facility Available

ఎగ్జిక్యూటివ్ కమిటి
అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొందూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

జనరల్ బాడీ మెంబర్లు
శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయి కుమార్
శ్రీ పాబోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)

President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

## తర్లుపాడు తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కెకె కిషోర్ కుమార్





అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్28): మండల తహసీల్దార్ గా కె కె కిషోర్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతం లో హనుమంతునిపాడు డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తు ప్రమోషన్ పై తహసీల్దార్ గా తర్లుపాడు లో బాధ్యతలు చేపట్టారు. కార్యాలయానికి విచ్చేసిన నూతన తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ కు, తహసీల్దా ర్ కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## ప్రారంభమైన వేసవి విజ్ఞాన తరగతులు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్28): స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులను ప్రారంభిం చడం జరిగినది. మార్కాపురం సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన శాస్త్రి అధ్యక్షతన ప్రారంభ సమావేశం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపసంచాలకులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన తర్వాత విద్యార్థులు ప్రార్థనాగీతం ఆలపించారు. డాక్టర్ మధుసూ దన శాస్త్రి పుస్తక పఠనం అందరికీ అవసరమైన విషయమని ముఖ్యంగా విద్యార్థులకు తప్పనిసరి అని తెలిపారు. ఈ వే సవి విజ్ఞాన తరగతులు అందరికీ దోహదపడతాయని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ముఖ్య అతిథి డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి కథలు, కథనాలు చదవడం విద్యార్థులకు ఆసక్తితో పాటు వి జ్ఞానాన్ని కలిగిస్తాయని అలాంటివి చదివేటప్పుడు కొత్త పదాలను నోట్ పుస్తకంలో రాసుకోవడం వల్ల వారి పదజాలం పెరుగుతుందని భాషా కౌశల్యం ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన శాస్త్రి మహాభా రతవిజ్ఞాన సర్వస్వము నాలుగు భాగాలను మరికొన్ని విలువైన పుస్తకాలను వారి సతీమణి జయలక్ష్మి చేత గ్రంథాలయా నికిబహుకరింప చేశారు. సుమారు పదివేల రూపాయల విలువ చేసే ఈ పుస్తకాలు గ్రంథాలయానికి ఒక విలువైన స ంపద అవుతుందని వారు అన్నారు. గ్రంథాలయాధికారి జి.వి. శివారెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి జూన్ 6వతేదీ వరకు జరిగే ఈ వేసవి విజ్ఞాన తరగతులలో పుస్తక పఠనంతో పాటు ఆటపాటలు, చిత్రలేఖనం, సంగీతం, చ దరంగం వంటి కార్యక్రమంలో కూడా ఆయా రంగాలలో నిష్ణాతులను రావించి నిర్వహించబడుతుందని విద్యార్థులంద రూక్రమం తప్పకుండా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విద్యార్థులను కోరారు. అనంతరం వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కందుల వసంత లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా

# పేదలకు భోజన సదుపాయం





అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్28): సోమవారం మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ఎటువంటి జీవనాధారం లేని అనాథలకు, వృద్ధులకు, నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించి వారి ఆకలి తీర్చడం జరిగింది .సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో అన్నం పరబ్రహ్మ స్వరూపమని భావించి ప్రపంచంలో మానవునికి ఏకైక శత్రువు ఆకలి, కావున ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ఆకలితో ఉన్న ఏ జీవికైనా పట్టెడు అన్నం పెట్టినచో ఆ పరమాత్ముని ఆకలి తీర్చినట్లే అని భావిస్తూ కందుల వసంత లక్ష్మి చేపట్టిన భోజన సదుపాయంతో ఆ దేవుడు వారికి చల్లని దీవెనలు ప్రసాదించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## ఎన్జీవో అసోసియేషన్ భవనము స్థలానికి అడంగల్ జారీ చేయండి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్28): తహసిల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కె చిరంజీవి ని వారి కార్యాలయంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చేగిరెడ్డి రామచంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శులు అంగిరేకుల శ్రీనివాసులు యాదవ్ ఆకుల శ్రీహర్ష తదితరులు సోమవారం కలిసి గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు . ప్రస్తుత ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నకు కేటాయించబడిన స్థలము, అందులోని భవనము యావత్తు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్ చేయవలసిందిగా వన్ బి అడంగల్ జారీ చేయవలసిందిగా కోరుచు దరఖాస్తును సమర్పించారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్, రికార్డుల ప్రకారం చర్యలు వెంటనే తీసుకుంటామని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు అని ఎన్జీవో సంఘం కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

## పెండింగ్లో ఉన్న శానిటరీ వర్కర్స్ 4 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్28): ఏపీ గవర్నమెంట్ హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వద్ద పెండింగ్ లో ఉన్న కార్మికుల నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న సానిటరీ వర్కర్స్ పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ ఇచ్చే వేతనాన్ని కూడా నెల నెల ఇవ్వకుండా నెలల తరబడి కార్మికులకు వేతనాలు పెండింగ్లో ఉంచడాన్ని ఆయన ఖండించారు. వేతనాలు చెల్లించకుండా కార్మికుల చేత పనిచేస్తున్న ఫస్ట్ ఆబ్జెక్టివ్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజెన్సీ విజయవాడ తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు నుండి పిఎఫ్ పేరుతో అమౌంట్ కట్ చేస్తూ వారి పిఎఫ్ ఖాతాలకు జమ జమ చేయకుండా, కాంట్రాక్టర్ షేర్ ను కూడా జమ చేయడం లేదని అన్నారు.పిఎఫ్ సంబంధించిన ఎటువంటి సమాచారాన్ని కాంట్రాక్టర్ అందించకుండా కార్మికులను ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు. జీతాలు అందకపోవడంతో కుటుంబాలు గడవక అప్పులు చేసి జీవనం సాగిస్తున్నారని అన్నారు. హాస్పిటల్లో రోగుల కు హాస్పిటల్ ను శుభ్రం చేస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జీతాలు అందకపోవడంతో సరైన ఆహారం లేక కార్మికుల కుటుంబాలు అనేక రోగాల గురవుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. హాస్పిటల్ సూపరిన్టెంట్ కు పలుమార్లు విన్నవించుకున్న సమస్య పరిష్కరించ లేకపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రీవెన్స్ సెల్ లో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె శివారెడ్డి, సుబ్రహ్మణ్యం, కే రూబెన్, రాజు, స్వప్న, బాలకృష్ణ, కొండమ్మ మల్లికార్జున, మీరంబి, నాగమణి, నూర్జహాన్, అరుణ, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం వేసవి కార్యక్రమంపై అవగాహన సమావేశం




అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 28): ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో సోమవారం కిశోర వికాసం వేసవి కార్యక్రమం జరిగినది. ఈ మీటింగ్ నందు యం ఎస్ కే లను ఆశా వర్కర్స్ ను ఆర్ పి లను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ లింగ వివక్షత, సంపూర్ణ ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత ఋతు స్రావం పరిశుభ్రత, లైంగిక వేధింపులు గురించి వివరించారు. యం ఎస్ కే లు కన్వీనర్లు అని కావున అందరికీ ముందుగానే అవగాహన కల్పించ వలసిందిగా ఆదేశించారు. సి డి పి ఓ బి సుశీల దేవి మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా గురించి, ఆత్మ రక్షణ, నైపుణ్యం ఉపాధి గురించి వివరించారు కిశోర వికాసం సమ్మర్ ప్రోగ్రాము అందరు కలసి విజయవంతం చేయాలని తెలియ పరచారు. ఈ కిశోర వికాసం మే నెల రెండవ తేది నుండి జూన్ నెల పదవ తేది వరకు ప్రతి మంగళ వారం ప్రతి శుక్ర వారం కిశోర వికాసం మీటింగ్ జరపాలని తెలియ చేసినారు. కిశోర వికాసం సమ్మర్ ప్రోగ్రాం మీటింగ్ కి సభ్యులు గా యం.ఎస్.కే, ఏ డబ్ల్యు డబ్ల్యు, ఆశా, వి ఓ లు, ఎం ఎల్ హెచ్ పి లు వుంటారని ముఖ్యంగా యం ఎస్ కె కన్వీనర్ గా ఉంటారని తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సిడిపిఓ బి సుశీలదేవి, ఎంఈ ఓ శార్వాణీ, మెప్మా సీయంయం ఎలిశా, ఎం పి హెచ్ ఎ ఎఫ్ జి సరస్వతి, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్, యం ఎస్ కె, ఆశా లు, ఆర్ పి లు ఏపీ ఎం పిచ్చయ్య లు హాజరయ్యారు .

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ఘనంగా గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్28): నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంధాలయంలో సోమవారం వేసవి శిక్షణ తరగతులు ప్రారంభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేసవి శిక్షణ తరగతుల ప్రారంభానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో సమయం వృధా చేసుకోకుండా గ్రంధాలయానికివెళ్ళి సమయాన్ని సద్వినియోగం చేసుకుని గ్రంధాలయంలో ఉన్న మ్యాగజైన్లు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నా పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ వేసవి శిక్షణ మొదటి రోజు కార్యక్రమం లో 40 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి, వెంకటేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు గంజి వీరయ్య, శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయ మాజీ చైర్మెన్ శివాపురం ఆంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,కొండా వెంకట రామిరెడ్డి, టీచర్ శివప్రసాద్,విశ్రాంత ఉపాధ్యాయులు బీరం రామిరెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి కాశీశ్వర్ రావు, హిందీ పండిట్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం టైలర్స్ అసోసియేషన్ కు లక్ష రూపాయలు ఇచ్చిన ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్28): టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తనవంతుగా రూ. 1,00,000 రూపాయలను సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టైలర్స్ సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ సభ్యులు ఎరిక్షన్ బాబు కు ధన్యవాదములు తెలిపారు. టైలర్ సోదర సోదరీమణులకు ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, టైలర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), అధ్యక్షులు వెంకటాచారి, ఎస్ వి ఆర్ వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, షేక్ ఇస్మాయిల్, రమణ పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన యంఇఓ ఆంజనేయులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 28): మండలంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మార్కులు సాధించిన విద్యార్థినీలను యంఇఓ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి స్వీట్లు పంచి అభినందించారు. యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొందిలి గాయత్రీ సింగ్ 582 మార్కులతో మండల ఫస్టు రాగా 5000 ప్రోత్సాహక నగదు బహుమతిని , జడ్ పి హెచ్ యస్ విద్యార్థిని కల్పన పాఠశాల ఫస్టు రాగా 2000 ప్రోత్సాహక బహుమతిని యిచ్చి తీపి మిఠాయిలు పంచారు. విద్యార్థులను బాగా చదివించి , ప్రోత్సహించిన గాయత్రి తల్లితండ్రులు కిషోర్ సింగ్ దంపతులను, కల్పన తల్లిదండ్రులు పవన్ దంపతులను శాలువాతో సన్మానించారు. యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని ఇలా ప్రోత్సహించటం జరుగుతుందనీ , ఒక ప్రణాళిక ప్రకారం పాఠశాలల ప్రారంభం నుంచే చదివినట్లయితే మంచి ఫలితాలు సాధించవచ్చనీ , పాఠశాలలలో ఉపాధ్యాయులు ఎంత చొరవ చూపినప్పటికీ ఇంటి వద్ద సమయం వృధా చేయకుండా తల్లిదండ్రులు గమనించాలనీ , అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారనీ తెలియచేశారు. విద్యార్థులను కూలీ, ఇతర పనులకు పంపకుండా క్రమశిక్షణతో పాఠశాలలకు పంపి వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులు బాగా చదువుకోవటం వల్లనే నేడు వారి తల్లిదండ్రులకు మంచి గౌరవం దక్కిందనీ తల్లిదండ్రులు గుర్తించాలనీ విద్యార్థులు మంచి చదువులు చదివేలా ప్రోత్సహించాలనీ పిలుపు నిచ్చారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలనధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులుతో పాటు జి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి,జడ్ పి హెచ్ ఎస్ ఐ సి శాఖమూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు చిట్టి నాయక్ పందరి, చెన్నకేశవులు,సీఆర్ యంటీ కోటేశ్వరరావు సురేష్ చెన్నకేశవులు తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సయ్యద్ ఆలీ జహీర్

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్28):పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. మొత్తం 138 మంది ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో 3 ఓట్లు మురిగిపోయాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులైన కె. శ్రీనివాస చౌదరి, సయ్యద్ అలీ జహీర్ లు ఇద్దరు పోటీ పడగా జహీర్ కు 83 ఓట్లు రాగా, శ్రీనివాస చౌదరికి 52 ఓట్లు లభించాయి. దీంతో 31 ఓట్ల ఆధిక్యంతో అలీ జహీర్ విజయం సాధించారు. కార్యదర్శి పదవికి వై. అనిల్ కుమార్ నాగేంద్ర రాజు లు పోటీ పడగా కేవలం 4 ఓట్ల తేడాతో నాగేంద్ర గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రవీంద్రనాథ్,జాయింట్ సెక్రటరీగా జవ్వాజి మధు సుధన్ రెడ్డి, కోశాధికారి గా డి జె. స్టాలిన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా బత్తుల వేణు గోపాల్, పైడిమర్రి రామచంద్ర లు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీని పలువురు న్యాయవాదులు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy




# దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించండి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్28): నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా స్మశాన వాటికలపై అగ్రవర్ణాలు తమ ప్రతాపం చూపుతున్నారని దళితుల స్మశాన వాటికలకు రక్షణ కల్పించాలని కోరుతూ కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గుడిపాడు గ్రామంలో 716/ఏ సర్వే నెంబర్లు పట్టణ దళితుల గృహాల సమీపంలో దళితుల స్మశానం ఉందని వారు తెలియజేశారు. కానీ నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తమ స్మశాన వాటికను కొందరు అగ్రవర్ణాలు ఆక్రమించుకున్నట్లు వారు వాపోయారు. గతంలో ఎక్కడ బాధ్యులుగా ఉన్న కొందరు రెవెన్యూ అధికారులు స్మశాన వాటికను సైతం అగ్రవర్ణాలకు పట్టాలు అందజేశారని ప్రస్తుతం నూతన ప్రభుత్వం అధికారం చేపట్టడంతో అక్రమంగా పట్టాలు పొందిన వారు తమ స్మశాన వాటికను తొలగించడానికి చర్యలు చేపట్టినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు స్మశాన వాటికకు పట్టాలు ఎలా అందజేస్తారు నేటికీ ఎవరికి అర్థం కాని విషయం అని వారు వాపోయారు. ఆ స్మశాన వాటిక దశాబ్దాలుగా ఉందని కానీ ఆ సర్వే నెంబర్లు 90 సెంట్లు అక్రమంగా కొందరు అధికారులు లాలూచిపడి ముడుపుల మత్తులో మునిగి తేలి ఇతరులకు ధారాదత్తం చేశారని అసలు ఇదేమి పద్దతి అని అంటూ దళితుల ప్రశ్నిస్తున్నారు. ముడుపుల మత్తులో మునిగి తేలి గతంలో కొందరు రెవెన్యూ అధికారులు చేపట్టిన అనాలోచిత చర్యల వలన ఇప్పటికి గుడిపాడు గ్రామంలో ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయని నేడు ఏకంగా దళితుల స్మశాన వాటికను సైతం ఇతర అగ్రవర్ణాలకు దార దత్తం చేశారంటే ఎర్రగొండపాలెం మండల రెవెన్యూ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. వారికి అనుగుణంగా స్థానిక నాయకులు పోలీసులు సైతం మద్దతు తెలియజేస్తున్నారని ఇటువంటి పద్ధతులు రాష్ట్రంలో ఎక్కడా లేవని వారన్నారు. సత్వరమే తమ స్మశాన వాటికను తమకు అప్పగించకుంటే జిల్లా కలెక్టర్ కు వినటి పత్రం అందజేస్తామని లేని పక్షంలో కుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత రెవెన్యూ అధికారులకు అందజేశారు.

# కిషోర బాలికా వికాసం సమ్మర్ క్యాంప్ పై అవగాహన



అగ్ని న్యూస్,కంభం (ఏప్రిల్ 28): స్థానిక మండల పరిషత్ కార్యాలయం సోమవారం కిశోర బాలికా వికాసం పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమ్మర్ క్యాంపు మే 2 నుండి జూన్ 10 వరకు బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించుట, బాల్య వివాహాలను నిరోధించుట 15 నుండి 18 సంవత్సరాల వయసు వారికీ ఏర్పాటు చేయబడుతుందనీ,ఈ క్యాంపు లో పిల్లలకు, తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందనీ ఐసిడిఎస్ సీడీపీఓ నీలోఫర్ బేగం తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వీరభద్రచారి, లీగల్ ఆఫీసర్ రత్నప్రసాద్,డి వై యం పి డి ఓ విజయలక్ష్మి, యం ఈ ఓ మాల్యాద్రి, మెడికల్ ఆఫీసర్ రసూల్, ఐ సి డి ఎస్ సూపెర్వైసర్ చెంచులక్ష్మి, వెలుగు ఏపీఎం మాధవి, మెడికల్ సూపర్వైజర్ గీత, మహిళా పోలీసులు, ఏ ఎన్ యం లు, వి ఓ ఏ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెంకట సుబ్బయ్య కు నివాళులు అర్పించిన వైసిపి నాయకులు



అగ్నిన్యూస్,పుల్లలచెరువు(ఏప్రిల్28): మండలంలోని కున్నంపల్లి గ్రామంలో మృతిచెందిన వైయస్సార్సీపీ కార్యకర్త ఉన్నగిరి నారాయణ తండ్రి ఉన్నగిరి వెంకట సుబ్బయ్య భౌతికకాయాన్ని సోమవారం వైసిపి నాయకులు సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి, ఆవుల కోటి వీరారెడ్డి నాయుడుపాలెం సర్పంచ్, యల్లారెడ్డి రోషిరెడ్డి,సీనియర్ నాయకులు మర్రివేముల భూమిరెడ్డి సుబ్బారెడ్డి, మల్లాపాలెం మాజీ పి. డి. సి. సి డైరెక్టర్మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్28): ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు.సోమవారం సాయంత్రం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని సచివాలయాల సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వారి అవసర నిమిత్తం సచివాలయం వచ్చినప్పుడు వారికి తగిన సూచనలు ఇస్తూ వారి దరఖాస్తును సకాలంలో పరిష్కారం చేసి వారికీ అందచేసే విధంగా జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిష్పక్షపాతం లేకుండా అర్హులకు లబ్ది జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల్లో అపోహలు లేకుండా అవగాహన కల్పించి అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలను అమలు చేసే బాధ్యత సచివాలయ సిబ్బందిదేనన్నారు. నియోజకవర్గంలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తానన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా పాలనే లక్ష్యంగా పాలన కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమీషనర్ ఐ. శ్రీనివాసులు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, పట్టణ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ.. అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

## రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి అమరావతి రాష్ట్రానికి ఆత్మ వంటిది



### – నియోజకవర్గ నేతలతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్28):అమరావతి రాజధాని పనుల పున: ప్రారంభానికి మే 2వ తేదీన రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం నేతలకు దిశానిర్ధేశం చేశారు.అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణమని,ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశారని, తెలంగాణకు హైదరాబాద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోందని అదే విధంగా మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని,అందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్మిస్తున్నారని,రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిదన్నారు

### హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం

### నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి తెలిపారు. మే 2 న జరిగే దేశ ప్రధాని మోడీ పర్యటనలో గిద్దలూరు నియోజకవర్గం నుండి వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,400 కేంద్రం కేటాయించింది.యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం.సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్న క్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని, వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, కౌన్సిలర్లు, క్లస్టర్, ఇంచార్జ్ లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి






## - సీడీపీఓ నీలోఫర్ బేగం

అగ్ని న్యూస్, బేస్తవారపేట (ఏప్రిల్ 28): మే నెల 2 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంప్ ను కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలి అని ఐసిడిఎస్ సీడీపీఓ నీలోఫర్ బేగం తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ క్యాంపు వినియోగించుకోవాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్చుట,బాల్య వివాహాలు అనర్థాల పై అవగాహన కల్పించడం పై అవగాహన కల్పించడం జరుగుతుంది అనిఅన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో,ఎంఈఓ,ఎంఎస్కేలు,విఓఎ లు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ప్రాంగణం గా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ



## – ఏ.కే.యూలో ఘనంగా యాంటి డ్రగ్స్ కార్యక్రమం

అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రిల్ 28): సమాజాన్ని ముఖ్యంగా యువతను చెడు మార్గంలో పయనింపజేస్తున్న డ్రగ్స్ వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అదే సమయంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీని డ్రగ్స్ రహిత విశ్వ విద్యాలయంగా తీర్చి దిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు అన్నారు. స్థానిక ఏ.కే.యూ కళాశాల ప్రాంగణం లో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరుల సూచనల మేరకు యాంటీ డ్రగ్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పశ్చాత్తాపాన్ని మించిన శిక్ష నేటి సమాజంలో మరొకటి ఏమీ లేదని అందువల్ల ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపానికి గురి కాకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగతమైన శ్రద్ధ కనబరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ఏకేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ వ్యవస్థల్లోనూ, విద్యా సంస్థల లోనూ వెలుగు చూడకుండా అనేక విషయాలు జరుగు తూనే ఉంటాయని, యాంటి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు, మనో విజ్ఞాన వైద్యులు చెబుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సరదాగా ప్రారంభమయ్యే డ్రగ్స్ వినియోగం అనేది జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు.
డ్రగ్స్ వినియోగం, ర్యాగింగ్ లేని విశ్వ విద్యాలయం గా ఆంధ్ర కేసరి యూనివర్శిటీని నేటి సమాజంలో నిలిపేందుకు విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఏ.కే.యూలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, సమిష్టి కృషితో పని చేయాలని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పిలుపు ఇచ్చారు. అంతే కాకుండా నేటి సమాజంలో డ్రగ్స్ వినియోగం, ర్యాగింగ్ వల్ల చివరికి విద్యార్థులు తమ మానసిక సామర్థ్యాలను కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడటం అనేది బాధాకరమని అన్నారు. ఇటువంటి డ్రగ్స్ వినియోగ భూతాన్ని మొగ్గ దశలోనే త్రుంచి వేయాలంటూ విద్యార్థినీ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న డాక్టర్ రవీంద్ర



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్28):కాకర్ల కోటయ్య కుమార్తె ఓణీలు ఫంక్షన్ కు డాక్టర్ మన్నె రవీంద్ర హాజరయ్యారు. ఈ ఫంక్షన్ కి నియోజకవర్గం లో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి ఆంజనేయులు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్.జిలాని , వెన్నా వెంకట్ రెడ్డి ,వడ్లమూడి లింగయ్య, ఊట్ల సీతయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా చిన్న మూర్తయ్య, పత్తి నారాయణ, గౌరీ శంకర్ శ్రీనివాస్ అంజి , ఆత్మ, పంతులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్ధవీడు మండలం లో అరాచకం





## – వైసీపీ వర్గీయుల పై టీడీపీ వర్గీయుల పాశవిక దాడి
## – గొడ్డలి తో తలలు పగలకొట్టిన వైనం

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)గిద్దలూరు నియోజకవర్గం లోని అర్ధవీడు మండలం లో అరాచకం చోటు చేసుకుంది. వైసీపీ వర్గీయుల పై టీడీపీ వర్గీయులు గొడ్డలితో పాశవికంగా దాడులు చేసి తలలు పగలకొట్టారు. టీడీపీ కి చెందిన కువ్వారపు నాగేంద్ర,వేశపోగు విజయ్ తదితర ఏడు మంది గొడ్డలితో దాడిచేసి వేశపోగు పెద్ద కాశయ్య,వేశపోగు కళావతి,వేశపోగు జ్వాల లపై దాడి చేయగా తలలకు బలమైన గాయాలు అయ్యాయి. దీంతో క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించారు. స్థానిక పోలీసులు న్యాయం చేయడం లేదని, బాధితులు సోమవారం ఎస్పీ దామోదర్ ని కలిసి పిర్యాదు చేశారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)